ప్రెస్ రిలీజు -1 హైదరాబాదు, 18,జూలై 2018.

ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తుందని, బంగారు తెలంగాణా సాధించడానికి కృషి చేస్తుందని, శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు.

బుధవారం బషీర్ బాగ్ లోని పరిశ్రమ భవన్ 3వ అంతస్తులో రాష్ట్ర ఎస్సీ/ఎస్టీ కమిషన్ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. హోం శాఖమాత్యులు నాయిని నర్సింహారెడ్డి, మంత్రులు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జి.వివేక్, బిసి కమీషన్ చైర్మన్ రాములు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ స్వామిగౌడ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు సమాజంలో గౌరవంగా ఉండేందుకు ప్రభుత్వం అన్నిరకాల సదుపాయాలను కల్పిస్తుందని రాష్ట్రస్థాయిలో ఎస్సీ,ఎస్టీ కమీషన్ కార్యకలాపాలను నూతన భవనం గౌరవ ముఖ్యమంత్రి కేటాయించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం పూర్తి సహాయ సహాకారాలు అందిస్తుందన్నారు.

డిప్యూటి సిఎం మహమూద్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్దికి కృషి చేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు నూతన కార్యాలయ భవనం కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం పని చేస్తున్నదని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ లందరికి అన్ని సదుపాయాలు కల్పించి వారి అభివృద్దికి సహాకరిస్తుందన్నారు. విద్యార్థి దశ నుండే తెలంగాణా ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన డా.ఎర్రోల్ల శ్రీనివాస్‌ను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా నియమించారన్నారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేసేలా సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వం పోలీస్ శాఖ తరపున సంపూర్ణ సహాయ సహాకారాలు అందిస్తామని హామీ ఇస్తున్నామన్నారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ ఎర్రొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ 2003 సంవత్సరం నుండి కమిటీ ఏర్పడిందని ఉమ్మడి రాష్ట్రంలో గుర్తింపు పొందలేదని, తెలంగాణా ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రాముఖ్యత సంతరించుకొని ఎస్సీ, ఎస్టీల సమస్యలు పరిష్కారానికి కమిటీ కృషి చేస్తుందన్నారు. నూతన భవనం కేటాయింపు పై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీల పై జరిగే అన్యాయాలు, అత్యాచారాలు జరుగకుండా కమిటీ కాపాడుతుందని, ఒక చైర్మన్‌గానే కాకుండా ఒక సేవకునిగా అంకిత భావంతో పని చేస్తానని అన్నారు. అట్రాసిటి కేసులలో బాధితుల సమస్యలు పరిష్కరించుటకు అన్ని జిల్లాలలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లలో చైతన్యం తెచ్చి, వారికి బంగారు తెలంగాణ ఫలితాలు అందించడమే కమీషన్ కర్తవ్యమని ఎర్రోళ్ల శ్రీనివాస్ వివరించారు.

------------------------------------------------------------

సహాయ సంచాలకులు, స.పౌ.సం .శాఖ, హైదరాబాద్ కార్యాలయము వారిచే జారీ చేయనైనది.